

# ఎక్కడుంది లోపం?

-కూర్మాన వెంకట సుబ్బారావు

"రాజ్యం ఉత్తరం వచ్చింది. బాబు రేపు మెయిల్ కి వస్తున్నాడు వాడికిష్టం కదా ... ఏమైనా రెండు రకాల తీపి పదార్థాలు చేయకూడదూ!" అన్నాడు రామనాథం పోస్ట్‌మాన్ ఇచ్చిన ఇన్లాండ్ లెటర్ చదువుతూ.

"ఎందుకు చెయ్యనూ? ప్రతిసారీ చెయ్యడం, వాడు తినకుండా వెళ్లిపోవడం... మామూలే! వాడు ఖరీదైన వంటకాలు రుచి మరిగాడు. మనింట్లో పదార్థాలు వాడికి సయించవు!"

"పోనీలే, వాడికి ఏవి నచ్చితే అవి తిననీ!" భార్యను సముదాయిస్తూ అన్నాడు.

"రాజ్యం! స్టేషన్‌కి వెళ్లి బాబుని రిసీవ్ చేసుకుని వస్తాను. వాడికిష్టమైన భోజనం చేసి ఉంచు. అన్నట్టు ... వాడికి గుత్తి వంకాయ కూర, కొబ్బరి చెట్నీ, మజ్జిగపులుసు చాలా ఇష్టం.." అంటూ తన డొక్కు వాహనాన్ని ఓ పది కిక్కులు కొట్టి స్టార్ట్ చేశాడు. అది పెద్ద శబ్దంతో ముందుకు నడిచింది.

"అమ్మా? ఈ నెలలో నా బర్త్ డే కదా? అన్నయ్య నాకు డ్రెస్సు తెస్తాడంటావా?" అంది పదిహేనేళ్ల సుగుణ.

"గుర్తుంటే తప్పకుండా తెస్తాడమ్మా?" చిరాగ్గా అంది రాజ్యం.

"గుర్తుండడమేమిటి రాజ్యం ... ఏవో పనుల ఒత్తిడివలన గాని వాడెప్పుడు మరిచిపోయాడు చెప్పు!"

"వాడిని వెనకేసుకు రావడం మీకు పరిపాటే! మన ఆలనా పాలనా వాడికి కిట్టదు. వయస్సు మళ్లిన తల్లిదండ్రులు, ఒక్కగానొక్క చెల్లెలు వాడికోసం కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తారన్న ఇంగితజ్ఞానం వాడికి లేకపాయె. పదివేలు జీతం ... ఏం ప్రయోజనం? వాడి చదువుకోసమే కదా మనం అప్పులపాలయ్యాం! పెళ్లికెదిగిన చెల్లెలు, రిటైరైన తండ్రి ఉన్నారన్న విషయాలు వాడి బుర్రలోకి వస్తాయా అని!"

"రాజ్యం! నీ పిచ్చిగానీ, వాడికి అవన్నీ గుర్తు లేవని ఎందుకనుకుంటున్నావు? పెన్షన్ డబ్బులతో ఇల్లు కొన్నాం. డబ్బు సరిపోతుందో లేదో నని మొన్ననే కదా కొంత పంపించాడు!"

"ఆఁ, మీలాంటి చాదస్తపు తండ్రి వాడికో వరం! నేను క్రితంసారి వచ్చినప్పుడు గట్టిగా చీవాట్లేస్తే ఏదో ముక్కుతూ మూలుగుతూ మన నెత్తిన అడుక్కునేవాడికి వేసినట్లు వేశాడు!"

"తృప్తిపడాలి రాజ్యం! అయినా, వాడలా



బాధపడుతూ ఇచ్చాడని నాకెందుకు చెప్పలేదు?"

"కొడుకేదో మీ కష్టం తెలుసుకుని ఇచ్చాడని తెగ సంబరపడిపోతున్నారు కదా ... మీ మనసెందుకు నొప్పించడమని!"

"రాజ్యం ...! వాడికి పెళ్లి చేశాం. క్రమంగా బాధ్యతలు తెలుసుకుంటాడు. చిన్న వయసు కదా!" అన్నాడు రామనాథం భార్యను సముధానపరుస్తూ.

000

"రాజ్యం! స్టేషన్‌కి వెళ్లి బాబుని రిసీవ్ చేసుకుని వస్తాను. వాడికిష్టమైన భోజనం చేసి ఉంచు. అన్నట్టు ... వాడికి గుత్తి వంకాయ కూర, కొబ్బరి చెట్నీ, మజ్జిగపులుసు చాలా ఇష్టం.." అంటూ తన డొక్కు వాహనాన్ని ఓ పది కిక్కులు కొట్టి స్టార్ట్ చేశాడు. అది పెద్ద శబ్దంతో ముందుకు నడిచింది.

గంట తర్వాత రామనాథం బండి దిగాడు.

"రాజ్యం! మంచినీళ్లు తీసుకురావే!" అన్నాడు రామనాథం వరండాలో నిలబడుతూ.

స్టేషన్ నుంచి బాబును తీసుకు వస్తానని వెళ్లిన మనిషి ఒంటరిగా రావడంతో రాజ్యం నలుదిక్కులూ చూస్తూ ఆరాటపడసాగింది.

"బాబు మామగారూ, అత్తగారూ కారేసుకు వచ్చారు. వాడిని వెంట తీసుకువెళ్తానని అన్నారు. వాడు కారెక్కాడు ... నేనేమో .... ...." అలవాటైన పాతపాటే పాడాడు రామనాథం.

"రండి, కాళ్లు కడుక్కోండి! గుత్తి వంకాయ కూర, కొబ్బరి చెట్నీ, మజ్జిగ పులుసు వేసుకుని భోంచేద్దురుగాని!" ఉబికి వస్తున్న కన్నీళ్లను పమిటచెంగుతో అదిమిపట్టుకుంది భర్తకు కనబడకుండా ఉండడానికి.

ఎగిసిపడే ఉద్వేగాన్ని లోలోపలే అణచుకుంటూ, "కన్నవాళ్లం ... మన పెంపకంలో కాస్తంత లోపం ఉందేమో ... ఏదైనా మనమే సర్దుకోవాలి, రాజ్యం!" అన్నాడు రామనాథం కొడుకు నిర్వాకం బాధ కలిగించినప్పటికీ.

■



## బిల్లు ట్రాజెడీ!

ఇటీవల హాస్యనటులు బ్రహ్మానందం, ఏ.వి.ఎస్, అలీ, తనికెళ్ల భరణి, రమాప్రభ ఒక జట్టుగా ఏర్పడి, ఒక చిత్రం షూటింగ్ కోసం యూరప్ వెళ్లారు. అక్కడి అందాల్ని వీక్షిస్తూ ఈఫిల్ టవర్‌కు చేరుకున్నారు. దాన్ని చూసి కిందకు దిగారు. ఆ ప్రాంతమంతా చలిగా ఉండటంతో గరంగరం చాయ్ తాగుదామని అందరూ ఒక హోటల్లోకి వెళ్లారు. ఇండియాలోలా వన్‌బై-టూ టీ కాకుండా ఒక్కొక్కరూ ఒక్కో టీ తాగుదామని ఆర్డరిచ్చారు. టీ వచ్చింది. పారిస్ అయినా హైదరాబాద్ ఇరానీ చాయ్‌లా ఉందని గుటగుటమంటూ నిమిషంలో కప్పులు ఖాళీ చేసేశారు. బావుంది బావుందంటూ కౌంటర్ దగ్గరకొచ్చి బిల్లు చూసేసరికి అందరి నోళ్లూ చేదెక్కాయి! భారతీయ కరెన్సీ ప్రకారం ఒక్కో టీకీ తొంభైఆరు రూపాయలు చెల్లించాల్సి రావడమే ఇందుకు కారణం. ఎంతైనా విదేశం కదా-అంటూ ఎవరి డబ్బులు వాళ్లే చెల్లించి ఆ హోటల్ నుంచి బయటపడ్డారు.



007